క్లుప్తంగా

నష్టపరిహారం ఇవ్వాలి



నారాయణపేట: జిల్లాలో ఇటీవల కురిసిన భారీవర్షానికి రైతులు పండించిన పంటలు నీటమునిగి అపారంగా నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో ఏఓకు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో బీకెఎస్ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప, నాయకులు అంజప్ప, తంగు విశ్వనాథ్‌రెడ్డి, రాము, గొడుగు లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మక్తల్: పట్టణంలో షిర్డీసాయిబాబా ఆలయంలో మక్తల్‌కు చెందిన గురుస్వామి, పారిజాత దంపతులు గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారిని ఆలయ పూజారి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

తహసీల్దార్‌కు వినతి



ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రం తువ్వ చెరువు అలుగు, తూమును మరమ్మతు చేపట్టాలని గురువారం రైతులు తహసీల్దార్ రవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కిరణ్ మాట్లాడుతూ.. సంబంధిత అధికారులు స్పందించి తూము, అలుగు మరమ్మతు చేపట్టాలని తహసీల్దార్‌ను కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బోయ నర్సప్ప, కతలప్ప ఉన్నారు.

ఎంపీడీఓగా నర్సింహారెడ్డి

మద్దూరు: మండల ఎంపీడీఓగా నర్సింహారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట జిల్లా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడి వచ్చారు. మద్దూరులో పనిచేసిన ఎంపీడీఓ జయరాములు మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నర్సింహారెడ్డిని నియమించారు.

ఎంపీడీఓగా కొండన్న

మరికల్: మండల ఎంపీడీఓగా కొండన్న గురువారం బాధ్యతలు చేపట్టారు. ఊట్కూర్ మండల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఈయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. అనంతరం ఆయనను సిబ్బంది సన్మానించారు. కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, ఏఈ వెంకటేష్, కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

మాగనూర్: మండల ఎంపీడీఓగా రహ్మతుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మక్తల్ ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న ఇయన పదోన్నతిపై ఎంపీడీఓగా ఇక్కడికి వచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయూష్ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ఊట్కూరు: చిన్నపొర్ల రైతువేదిక భవనంలో గురువారం ఆయూష్ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శైలజారెడ్డి, ఫార్మసిస్టు సాయిబాబ, చంద్రయ్య, సంతోష్ బృందం ఆధ్వర్యంలో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరుగురిని హైదరాబాద్ ఆయూష్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం పంపించారు. రవీందర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి సురేష్‌నాయక్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

పార్టీకి తీరనిలోటు

మద్దూరు: సీపీఐ పార్టీ, రైతు సంఘం జిల్లా నాయకుడు రాజిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని జిల్లా నాయకులు కొండన్న, ఇందనూరు బషీర్ తెలిపారు. కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డికి చెందిన రాజిరెడ్డి బీద కుటుంబంలో పుట్టి సమాజ మార్పుకు తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు. పార్టీ నాయకులు సంతోష్, శ్రీనివాస్ వెంకటేష్, నర్సింహులు, చెన్నప్ప, సురేష్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

మాగనూర్ (కృష్ణా): కృష్ణా మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30న సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే అవగాహన సదస్సు విజయవంతం చేయాలని కోరారు.





కోస్గిలో ఉపాధ్యాయులకు సన్మానం



మరికల్‌లో ..



ఊట్కూరులో..

గురువులు భవితకు బాటసార్లు

నారాయణపేట రూరల్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సర్వేపల్లి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా కలిసి టీచర్లను శాలువాతో సన్మానించి మెమెంటో అందించారు. రాధాకృష్ణన్ తన జీవితంలో ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

కోస్గి: రాధాకృష్ణన్‌ను ఉపాధ్యాయులందరూ ఆదర్శంగా తీసుకోవాలని పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్ అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. మండల విద్యావనరుల కేంద్ర ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే ఆధ్యాత్మిక, వైజ్ఞానిక మానవతా ధార్మిక సంస్థ స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని బహార్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 40మంది ఉపాధ్యాయులను సన్మానించారు. అదేవిధంగా పట్టణంలోని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ పూర్ణ చంద్ర యాదవ్ ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. ఆయా కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు వెంకటేశ్వర్‌రావు, పవన్ కుమార్, జనార్దన్, రత్నమాల, హన్మంతు, సంగీత, హెచ్‌ఎం వెంకటేశ్వరి, స్ఫూర్తి కుటుంబ సభ్యులు ప్రతాప్, సుమశ్రీ, విజయ్‌కుమార్, మాణిక్ రెడ్డి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు బెజ్జు వెంకట్రాములు, వెన్న శేఖర్, కో–ఆర్డినేటర్ రత్నమాల, సీఆర్పీ దస్తయ్య పాల్గొన్నారు.

మక్తల్: రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని మంతన్‌గోడ్‌లో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పుస్తకాలు అందజేశారు. విద్యార్థులకు ఎమైన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదవుకుని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకోని రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, జీహెచ్‌ఎం పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్యసమాజ్ భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పెద్దజట్రం పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వంశీ నచికేతారెడ్డి, మాజీ సర్పంచ్ సబితా విజయ్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కనకప్ప, చందులాల్, శెట్టి రమేష్, ఇబ్రహీం కలీల్, లింగారెడ్డి, గోవిందప్ప, సుభాష్, కృష్ణయ్య పాల్గొన్నారు.



పేటలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

చిన్నపొర్లలో ..

మండలంలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాల ఆర్ట్ అండ్ డ్రాయింగ్ టీచర్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం తన రక్తంతో రాధాకృష్ణన్ చిత్రాన్ని గీసి ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నాడు. ఊట్కూరు గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఐదు ఏళ్లుగా చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులకు చిత్రలేఖనంపై ప్రోత్సహించారు.

ధన్వాడ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌సాగర్, రామకృష్ణ, రాఘవేందర్‌నాయుడు, వెంకట్రాములు, నారాయణ, శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని కంసాన్‌పల్లిలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఉపాధ్యాయులు విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. డీఆర్‌పీ శ్రీనివాస్, సౌజన్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఉందేకోడ్‌లో అంగన్‌వాడీ సెంటర్ –3లో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సెంటర్ ఆయా సుజాత, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు.

దామరగిద్ద: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

మాగనూర్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు రాధకృష్ణన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే లింగబేదాన్ని తొలగించవచ్చు

చదువుద్వారనే లింగబేదాన్ని తొలగించడానికి సాధ్యపడుతుందని జిల్లా మహిళ సాధికారత కేంద్ర ఆర్థిక నిపుణుడు విజయ్‌కుమార్ విద్యార్థినులకు సూచించారు. మద్దూర్‌లోని గీతాంజలి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ సాధికారత, బేటీ బచావో బేటీ పడావో సంస్థలు విద్యార్థినులకు బాల్య వివాహాలు, బాలిక చదువు, అంశాలపై అవగాహన కల్పించారు. మెంటర్లు స్వప్న, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



ధన్వాడలో..



కోస్గిలో..



ఉందేకోడ్‌లో..



దామరగిద్దలో..



మాగనూర్‌లో

ఎమ్మెల్యేకు సన్మానం

ఊట్కూరు: విద్యుత్ సిబ్బందికి యధాస్థానంలో రిపోస్టింగ్ ఇవ్వడంపై గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విద్యుత్‌శాఖ సిబ్బంది సన్మానించారు. యూనియన్ జిల్లా నాయకులు బాలరాజు మాట్లాడుతూ.. యూనియన్ సంఘాల నాయకులు సీఎం రేవంత్‌కు తమ బాధలు చెప్పుకోవడంతో మళ్లీ రిపోస్టింగ్ ఇవ్వడంతో యధాస్థానాలకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

21న విజయోత్సవ సభ



నారాయణపేట: సామాజిక న్యాయం అమలు కావాలని దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను ఈ నెల 21న మరికల్ మండల కేంద్రంలో సూర్యచంద్ర కన్వెన్షన్‌హాల్ టీమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సిరిసనోళ్ల బాల్‌రాజు మాదిగ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజు, జోగు రామస్వామి, బుల్లెట్ రాజు, ఎలుక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నందిపాడ్‌లో పోషణ్ అభియాన్

మద్దూరు: అంగన్‌వాడీల్లో గర్భిణి, బాలింతలకు, కిశోరబాలికలు, చిన్నారులకు అందజేసే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూపర్‌వైజర్ సరోజ సూచించారు. గురువారం మండలంలోని నందిపాడ్‌లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు ఇవ్వాల్సిన అదనపు ఆహారం గురించి తల్లులకు వివరించారు. పిల్లల బరువు, ఎత్తు తుచి తల్లులకు అదనపు ఆహారం గురించి వివరించాలని అంగన్‌వాడీలకు ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు రక్తహీనత బారిన పడకుండా ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బాలమణి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



మెనూ ప్రకారం వడ్డించాలి



మాగనూర్(కృష్ణా): కృష్ణా మండల పరిధిలోని తంగిడి ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలను ఎంపీడీఓ దానయ్య గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు మధ్యాహ్నభోజనం మెనూ ప్రకారం వడ్డించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించేవిధంగా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

మక్తల్: బీజేపీ పిలుపుమేరకు పట్టణంలోని 173 బూత్‌లో సభ్యత్వ నమోదును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య గురువారం ప్రారంభించారు. ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. బీజేపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. కన్వీనర్ కర్నిస్వామి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ద్యావరింటి నర్సింహారెడ్డి, మల్లికార్జున్, రాజశేఖర్ రెడ్డి, హన్మంతు, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యోగం నుంచి తొలగించాలి

కృష్ణా: మండలంలోని ముడుమాల్ యాదవేంద్ర స్వామి ఆలయ పూజారి ఉద్దేశ పూర్వకంగా దళితులను అవమానపర్చడంతోపాటు పెళ్లిని ఆలయంలో జరగకుండగా అడ్డుకున్నందుకు ఆయనను అరెస్టు చేయాలని, అలాగే ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు నాగేష్ మాట్లాడుతూ కొంతకాలంగా ఆలయంలో అన్నికులాల వారు పెళ్లిళ్లు చేసుకుంటున్నా కావాలనే ఆయన దళితులను అవమానపరిచాడని ఆరోపించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కృష్ణా, పృథ్వీరాజ్, మారెప్ప, తిమ్మప్ప, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న నాయకులు

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



మక్తల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



పేటలో మాట్లాడుతున్న సీఐ శివశంకర్

మక్తల్: కులమతాలకు అతీతంగా శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శాంతిసమావేశాన్ని సీఐ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఈ నెల 7న, వినాయకచవితి, 16న, మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున హిందూ, ముస్లింలు కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. అనంతరం సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ..ఉత్సవాల సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, కర్నిస్వామి, రాజశేఖర్ రెడ్డి, ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ శివశంకర్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలో శాంతి సమావేశం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలులో భాగంగా గణేష్ శోభాయాత్ర సమయంలో విగ్రహాల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలను చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుందని, నిమజ్జనం అయ్యే వరకు ప్రతి గణేష్ మండపానికి 24 గంటలు భద్రత కల్పిస్తామని, సిఫ్ట్ వారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తారని చెప్పారు. నిర్వాహకులు హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

మరికల్: పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్‌ఐ మురళి అన్నారు. మండలంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం శాంతి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే వినాయక మండపాల కోసం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వహకులు హరీష్, రాజేష్, రఘు, చెన్నయ్య, రవి, గోపాల్, సురేష్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తహసీల్దార్ రవి అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని మండలపాల నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం రోజు విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎస్‌ఐ కృష్ణం రాజు, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, జమీర్ అలీ, నాసీర్‌ఖాన్, శంకర్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలో వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సీఐ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశం నిర్వహించారు. వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని మండలపాల నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఎస్‌ఐ రమేష్ మాట్లాడుతూ.. నిమజ్జనం సమయంలో ఎలాంటి అల్లర్లకు చోటులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, ఉమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు ఎండీ యూసుఫ్, సుదర్శన్‌గౌడ్, నూర్ అహ్మద్, షాకీర్ హుస్సేన్, లక్ష్మారెడ్డి, జలీల్ పాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు.

నర్వ: శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలని ఎస్‌ఐ కురుమయ్య అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతిసమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మరికల్‌లో మాట్లాడుతున్న సీఐ రాజేందర్‌రెడ్డి

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నారాయణపేట రూరల్ : మండలంలోని జాజాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులై ఒక రోజు విద్యాబోధన చేశారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు ఉపాధ్యాయ పాత్ర పోషిస్తూ తరగతుల్లో విద్యాబోధన చేశారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం భారతి, టీచర్లు నర్సింహ, భానుప్రకాష్, మధుసూదన్‌రావు, శశిరేఖ, శ్రీదేవి, నిర్మల, శిరీష పాల్గొన్నారు.



విద్యార్థులతో ఉపాధ్యాయులు

రైతు భరోసా అందజేయాలి

కోస్గి: ప్రభుత్వం వానాకాలం పంటకు సంబంధించి రైతు భరోసా పెట్టుబడి సాయం రైతులకు వెంటనే అందజేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు వెంకట్ నర్సింహులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతు భరోసా పథకానికి నిధులు మంజూరు చేసి రైతులకు పెట్టుబడి సాయమందించాలన్నారు.